క్లుప్తంగా

ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

మద్దిపాడు: మండలంలోని ఏడుగుండ్లపాడులో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గ్రామ ప్రజలు తమకు ఆరోగ్యపరంగా ఉన్న ఇబ్బందులను డాక్టర్లకు వివరించి వారి సలహాలు తీసుకుని మందులు తీసుకున్నారు. ఆరోగ్య సురక్షలో పరీక్షల అనంతరం అవసరమైతే కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తున్నట్లు డాక్టర్ జగదీష్‌బాబు తెలిపారు. ప్రతి రోగికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దీని వలన ఆరోగి పూర్వ చరిత్ర మొత్తం ఆన్‌లైన్‌లో ఉంటుందని వేరే చోట చూయించుకోవాల్సిన అవసరం ఉన్న సమయంలో ఆన్‌లైన్‌లో రోగి డేటాను పరిశీలించి తగు చికిత్స చేసేందుకు వీలుపడుతుందని తెలిపారు. మంగళవారం ఏడుగుండ్లపాడులో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్షలో 356 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో ఆర్థోపెడిక్ స్పెషలిస్టు డాక్టర్ రామారావు పీహెచ్‌సీ డాక్టర్ ఆనందమోహన్, సూపర్‌వైజర్ బాలకోటయ్య, నాగరాజి, సీతమ్మ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, సర్పంచ్ శిల్ప, గ్రామ కార్యదర్శి గురువర్ధిని, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన ఓట్లకు ఏప్రిల్ 14 వరకు గడువు

కొత్తపట్నం: మండలంలో నూతన ఓట్లకు అర్హత కలిగిన వారు ఏప్రిల్ 14 లోపు దరఖాస్తు చేసుకోవాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31 డిసెంబర్ 2005 లోపు పుట్టిన ప్రతి ఒక్కరూ ఓటుకు అర్హులన్నారు. పూర్తి వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, పదో తరగతి మార్కులిస్టు, ఫొటో తీసుకుని మా దగ్గరకు చేర్చితే తామే ఆన్‌లైన్ చేస్తామన్నారు. ముందుగా మీ బూత్‌లో ఓటు ఉందా, లేదా చూచుకోవాలని తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు, బూత్ కన్వీనర్లు గమనించాలన్నారు.

అయ్యప్ప సన్నిధిలో ఎమ్మెల్యే 'అన్నా' పూజలు

కొనకనమిట్ల: మండలంలోని చినారికట్లలోని అయ్యప్పస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప జన్మదినం సందర్భంగా ఎంపీపీ మురళీకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలు, నగరోత్సవంలో అన్నా పాల్గొన్నారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉడుముల గురవారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రామనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ శంకర్‌రెడ్డి, సర్పంచ్ గోసుల అనురాధ, ఎంపీటీసీ ధనలక్ష్మి, బంగారు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే మహిళా సాధికారత

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీతోనే మహిళా సాధికారత సాధ్యమని గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని మిట్టమీదిపల్లెలో ఆమె మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి వారి ప్రయోజనాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. వైస్ చైర్మన్ కాతా దీపికా, కౌన్సిలర్లు దేమా చౌడేశ్వరి, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, నాసరి సుభాషిణి, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజమ్మ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండారు నిర్మలాదేవి, కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్‌వలి, నాయకులు నాసరి శ్రీను, దేమా శ్రీరాములు, పాలుగుళ్ల అనసూయమ్మ, ఇప్పాల వెంకటేశ్వర్లు, ఓబయ్య, నరసింహులు, రమణ పాల్గొన్నారు.

పిల్లలను అపహరించే ముఠా కలకలం

దొనకొండ: పిల్లలను అపహరించే ముఠా కలకలం సృష్టించిన సంఘటన దొనకొండలో మంగళవారం వెలుగుచూసింది. ముఠా నుంచి తప్పించుకున్న ఓ విద్యార్థి తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక శివాజీనగర్‌కు చెందిన లక్ష్మణరావు కుమారుడు ఉదయ్ గణేష్ సాయి విజ్ఞాన్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. పాఠశాల నుంచి ఇంటికి వెళ్తుండగా రైల్వేస్టేషన్ నుంచి శివాజీనగర్ వైపు వెళ్లే దారిలో నిరుపయోగంగా ఉన్న రైల్వే క్వార్టర్స్‌లో అగంతకులు మంకీ క్యాప్‌లు ధరించి వ్యాన్‌తో ఉన్నారు. ఇంటికి వెళ్తున్న విద్యార్థి ఉదయ్ గణేష్‌ను గమనించి దుండగులు దగ్గరకు వెళ్లారు. నోరు మూసి వ్యాన్ వద్దకు తీసుకెళ్లి ఎడమ చేతికి మిషన్‌తో మత్తు ఇచ్చే ప్రయత్నం చేశారు. బాలుడు తప్పించుకుని పరుగు తీసి ఇంటికి వెళ్లాడు. తల్లిదండ్రులకు విషయం తెలపగా వారు ఆ ప్రాంతం చేరుకునేసరికి అగంతకులు అప్పటికే వెళ్లిపోయారు. ఈ విషయమై ఎస్‌ఐ సంపత్‌కుమార్‌ను వివరణ కోరగా సంఘటన జరిగిన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు పరిశీలించామని, తమకు అటువంటి ఆనవాళ్లు కనిపించలేదన్నారు.

ఎస్‌ఎన్‌పాడులో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేస్తాం

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున



పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న మేరుగు నాగార్జున

మద్దిపాడు: సంతనూతలపాడులో వైఎస్సార్ సీపీ జెండాను మరోమారు సగర్వంగా ఎగుర వేయబోతున్నట్లు సంతనూతలపాడు ఇన్‌చార్జి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. మంగళవారం ఆయన మద్దిపాడులో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మేరుగు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలకు పార్టీ శ్రేణులు కదనోత్సాహంతో ఉన్నాయని, వారందరూ కలిసికట్టుగా పనిచేసి సంతనూతలపాడు చరిత్రలో నూతన అధ్యాయాన్ని రాయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఏ గ్రామం వెళ్లినా, వార్డులోకి వెళ్లినా ఘన స్వాగతం పలుకుతూ తమ మనోగతాన్ని చెప్పకనే చెబుతున్నారని ఎక్కడకు వెళ్లినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు తమకు అందాయని గొప్పగా చెబుతూ మరోమారు ఆయననే ముఖ్యమంత్రిని చేసుకుంటామని సగర్వంగా చెబుతున్నారన్నారు. నియోజకవర్గానికి కొత్తవాడినైనా తనకు బాసటగా నిలుస్తూ నడిపిస్తున్న పార్టీ నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కార్యకర్తలకు తాను అండగా నిలుస్తానని ఆయన మాట ఇచ్చారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఎవరు వదులుకుంటారని అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ ఫలాలు ప్రభుత్వం గ్రాఫ్‌ను అమాంతంగా పెంచేశాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న ఫాలోయింగ్ చూసి ఓర్వలేని చంద్రబాబు నీతిమాలిన రాజకీయం చేస్తున్నారని, కేసుల్లో నుంచి బయట పడడానికి బీజేపీ నాయకుల ముందు మోకరిల్లి వారి ప్రాపకం కోసం పొత్తు కథ నడుపుతూ కుటిల రాజకీయం చేస్తున్నాడని అన్నారు. బీజేపీలో కూడా తన కోవర్టులను ముందుగా పంపి వారికి సీట్లు కేటాయించేలా వదినను అడ్డు పెట్టుకుని డ్రామాకు తెరలేపాడని, పొత్తు విషయంలో మూడు పార్టీలు జుట్లు పట్టుకుని గుద్దులాడుకుంటున్నాయని విమర్శించారు. ప్రజలకు ఇది మంచి చేశాను.. నాకు ఓటు వేయండి అని అడిగే దమ్ము ధైర్యంలేని చంద్రబాబు తన పచ్చపత్రికల్లో రోజుకో కథనం రాయిస్తూ ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమాన్ని ప్రారంభించాడని అన్నారు. ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా అంటూ ఎస్సీలను అవమానించిన నీచుడు చంద్రబాబు అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయం వచ్చేసరికి ఆయనకు ఎస్సీల మీద ప్రేమ కారిపోతుందంటూ పచ్చ పత్రికల ద్వారా ప్రచారం చేయించుకోవడం, అదే విధంగా బీసీలు టీడీపీకి వెన్నెముక అంటూనే వారికి వెన్నుపోటు పొడిచిన వైనం ఏపీ ప్రజలు మర్చిపోలేదని అన్నారు. 2014 ఎన్నికల్లో రైతులకు రుణమాఫీ అని చెప్పి గద్దెనెక్కిన చంద్రబాబు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన సంగతి ఇంకా అందరికీ గుర్తుందని అన్నారు. ల్యాండ్ మాఫియాకు, ఇసుక మాఫియాకు, ఒకటేంటి ప్రజలను మోసం చేయడానికి అవకాశం ఉన్న ప్రతి చోటు కేరాఫ్ చంద్రబాబు అన్నారు. చంద్రబాబు అంటే మోసమని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే నమ్మకమని ప్రజలు గుర్తించారన్నారు. 2019 ఎన్నికల్లో కేవలం 23 సీట్లు మాత్రమే ఆంధ్రప్రదేశ్ ప్రజలు టీడీపీకి ఇచ్చారని, ఈసారి పూర్తిగా చుట్ట చుట్టి బంగాళాఖాతంలో వేయడం ఖాయమని అన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటును వైఎస్సార్ సీపీకి ఫ్యాను గుర్తుపై వేయాలని ఆయన కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని, తనకు అండగా నిలవాలని ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి వాకా కోటిరెడ్డి, మోరబోయిన సంజీవరావు, బెజవాడ రాము, పోలినేని శ్రీనివాసరావు, రామాంజనేయులు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

నాగులుప్పలపాడు: టీడీపీకి చెందిన 30 మంది నాయకులు ఆ పార్టీని వీడి మంగళవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి , సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి మేరుగు నాగార్జున సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కనపర్తి గ్రామానికి చెందిన పాకనాటి నారపరెడ్డి తన అనుచరులతో చేరారు. మంత్రి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలన పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని చూసి చాలా మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని అందరినీ కలుపుకొని పనిచేస్తానని మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. నలమలపు కృష్ణారెడ్డి, పోలినేని కోటేశ్వరరావు ఉన్నారు.

శివారులో అపూర్వ ఆదరణ



ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న బాలినేని శచీదేవి

ఒంగోలు: నగరంలోని 50వ డివిజన్ శివారు ప్రాంతాలైన చైతన్య కాలనీ, నేతాజీ కాలనీతో పాటు 45వ డివిజన్‌లో నివాసం ఉండే పేదలు మంగళవారం 'మహిళలతో మమేకం- స్త్రీ శక్తితో శచీదేవి' కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంటింటి పర్యటన చేపట్టిన శచీదేవి, శ్రీకావ్యలకు అపూర్వ ఆదరణతో స్వాగతించారు. మంగళవారం రాత్రి రెండు ప్రాంతాల్లో శాసనసభ్యుడు బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, వారి కోడలు శ్రీకావ్యలు వేర్వేరుగా పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. చాలామంది తమకు ఇళ్లపట్టాలు వచ్చాయని, ఇళ్లు కట్టుకునే శక్తి తమకు లేదని, ప్రభుత్వంతోనే కట్టించి ఇవ్వాలని కోరారు. గతంలో మురికి కూపంగా ఉండడంతోపాటు తీవ్ర ఇబ్బందులు ఉండేవని, కానీ నేడు ఆ సమస్యలు తగ్గాయన్నారు. ఇటీవల నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో తమ ప్రాంతంలో విద్యుత్ అంతరాయం బెడద లేకుండా పోయిందని పేర్కొన్నారు. కాలనీల్లో కూడా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు కూడా జరిగాయంటూ తమ ప్రాంతంలో ఏమేమి జరిగిందనేది కూడా పలువురు కాలనీ పెద్దలు వివరించారు. ఈ సందర్భంగా శచీదేవి , శ్రీకావ్యలు మాట్లాడుతూ త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అదంతా మీ చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. మన నియోజకవర్గంలో గత డిసెంబర్ నాటికి రూ. 4500కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సంక్షేమానికి రూ. 1442 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జగనన్న తోడు పథకం ద్వారా సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు. ప్రస్తుతం వడ్డీ వ్యాపారులు చిరు వ్యాపారుల జోలికి కూడా రాలేని పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అఖండ మెజార్టీతో ఇక్కడ వాసన్నను, అక్కడ జగనన్నను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ అంబటి ప్రసాదరావు, డివిజన్ అధ్యక్షుడు జల్లిపల్లి సురేష్, పలు విభాగాల నేతలు తమ్మినేని మాధవి, సువర్ణ, జిల్లెళ్లమూడి రమాదేవి, బొప్పరాజు జ్యోతి, పల్లా అనూరాధ, గృహలక్ష్మి, జల్లిపల్లి సుబ్బులు, మల్లీశ్వరి, మరియమ్మ, కోటేశ్వరి, రవణమ్మ , వెన్నపూస కుమారి వెంకటేశ్వరరెడ్డి, పల్నాటి రవీంద్రారెడ్డి, పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, నితిన్‌రెడ్డి, చిలకల శ్రీనివాసరెడ్డి, పిల్లి శ్రీనివాసరెడ్డి, తిరుపతిరెడ్డి, రంగిరెడ్డి రామిరెడ్డి, ఉండేల శ్రీనివాసరెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

ఉమ్రా యాత్రకు బయలుదేరిన ముస్లింలు



ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్న ముస్లింలు



దువా చేస్తున్న మర్కస్ మసీదు మౌలానా హుసేన్, మత పెద్దలు

ఒంగోలు టౌన్: ఒంగోలు నగరం, పరిసర ప్రాంతాలకు చెందిన 25 మంది ముస్లింలు మంగళవారం ఉమ్రా యాత్రకు బయలుదేరారు. నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఇస్మాయిల్ బేకరీ వద్దకు చేరుకున్న యాత్రికులకు పెద్ద సంఖ్యలో చేరుకున్న బంధువులు, స్నేహితులు, నగర ముస్లిం ప్రజలు, మతపెద్దలు వీడ్కోలు పలికారు. ఇక్కడ నుంచి బయలుదేరి హైదరాబాద్‌లోని హజ్ హౌస్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి బుధవారం రాత్రి షంషాద్‌బాద్ ఎయిర్ పోర్టుకు చేరుకొని సౌదీ అరేబియాకు బయలుదేరుతారు. అక్కడ పవిత్ర మక్కా, మదీనా పుణ్యక్షేత్రాలను సందర్శించి ప్రార్థనలు చేస్తారు. మొత్తం 15 రోజులపాటు ఈ యాత్ర కొనసాగుతుంది. పవిత్రమైన రంజాన్ మాసంలో మక్కా యాత్ర చేయడం పుణ్యఫలమని ముస్లిం సోదరులు నమ్ముతారు. ప్రశాంతంగా, విజయవంతంగా యాత్రను పూర్తి చేయాలని, ఆధ్యాత్మిక యాత్ర స్ఫూర్తితో జీవితాన్ని గడిపేలా అల్లా ఆశీర్వదించాలని మర్కస్ మజీద్ మలానా హుసేన్ దువా చేశారు. ఈ సందర్భంగా ఉమ్రా యాత్రకు బయలు దేరిన ముస్లిం సోదరులకు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ పండ్లు, కాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబర్ ఆదం షరీష్ (బుజ్జి), ముస్లిం పెద్దలు ఎస్‌కే బాష, ముహమ్మద్ ఖాదర్, ఎంఏ సాలార్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి



ఎమ్మెల్యే అన్నాను సన్మానిస్తున్న గ్రామస్తులు

మార్కాపురం టౌన్: వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ నేతలకు మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి అన్నా రాంబాబు దిశానిర్దేశం చేశారు . మంగళవారం మార్కాపురంలోని తన నివాసంలో రాయవరం గ్రామానికి చెందిన నాయకులతో అన్నా మాట్లాడారు. మే 13న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. గ్రామానికి చెందిన 25 మంది ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి, తమ్మిశెట్టి ఆంజనేయులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి

మార్కాపురం రూరల్: ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని మార్కాపురం రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ సూచించారు. మండలంలోని వేములకోట గ్రామంలో మంగళవారం సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వెంకటేశ్వర స్వామికి జలాధివాస వేడుకలు



స్వామి వారి విగ్రహాలకు జలాధివాసం చేస్తున్న వేదపండితులు

చీమకుర్తి: సంతనూతలపాడులో శ్రీదేవి భూదేవి కల్యాణ వెంకటేశ్వరస్వామి ప్రతిష్టా మహోత్సవాలు పురస్కరించుకొని ముందురోజు మంగళవారం స్వామి వారి విగ్రహాలకు వేదపండితులు జలాధివాసం చేశారు. బుధవారం 8.28 గంటలకు స్వామి వారి విగ్రహాల ప్రతిష్టా మహోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా అర్చకులు తెలిపారు.



అర్చకులచే అలంకరించిన శ్రీదేవి భూదేవి కల్యాణ వెంకటేశ్వరస్వామి విగ్రహాలు

కల్పన మృతదేహానికి నివాళి

నాగులుప్పలపాడు: వైఎస్సార్ ఈసీపీ సీనియర్ నాయకులు, పీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ పెనుబోతు రంగారావు సోదరి కల్పన మృతి చెందడంతో మంగళవారం ఆమె భౌతికకాయానికి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి మేరుగు నాగార్జున నివాళులర్పించారు. అనంతరం రంగారావును ఓదార్చి ధైర్యం చెప్పి తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణా రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారు బాబు, పార్టీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, పులిచర్ల పరంధామిరెడ్డి, పోలినేని కోటేశ్వరరావు, ఓబుల్ రెడ్డి, జమండ్లమూడి శ్రీనివాసరావు, ప్రసన్న తదితరులున్నారు.




కల్పన మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి నాగార్జున

ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌ఓలు కీలకం

పొదిలి రూరల్: ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌ఓలు(బూత్ లెవెల్ ఆఫీసర్లు) ఎంతో కీలకమని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొదిలి, కొనకనమిట్ల మండలాల బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో సమీక్షించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యోగులుగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం గౌరవంగా భావించాలన్నారు. ఈ ప్రక్రియలో చిన్న తప్పు కూడా పెద్ద సమస్యలకు దారి తీస్తుందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజకీయ నాయకులు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార వాహనాలు తిప్పినా, ఇంటింటి ప్రచారం చేసినా, బహిరంగ సమావేశాలు నిర్వహించినా ఉన్నతాధికారులకు సమాచారం తెలియజేయాలని ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్ మహమ్మద్ జియా ఉల్‌హక్, ఈఓఆర్డీ కృష్ణ, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త ఓ సైనికుడే..

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో మాట్లాడుతున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

కురిచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి కార్యకర్త ఒక సైనికుడేనని ఆ పార్టీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి కుల, మత,వర్గ, రాజకీయ వ్యత్యాసాలు చూడకుండా అర్హులకు అభివృద్ధి-సంక్షేమ పథకాలు అందించి జనరంజక పాలన కొనసాగించారన్నారు. ఇక్కడ ఆదర్శ పాలన అందించి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని కొనియాడారు. జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న సాహసోపేత నిర్ణయాలతో నేడు అన్ని విధాలా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. రైతులకు పంటలు సమృద్ధిగా పండి వాటికి గిట్టుబాటు ధరలు వచ్చి రైతులు ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన త్వరలో జిల్లాకు ఉన్నందున, ప్రతి కార్యకర్త సమాయత్తమై ఆయనకు సంఘీభావం తెలిపాలన్నారు. నియోజకవర్గంలో 20 ఏళ్లలో బూచేపల్లి కుటుంబం చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. మేలో జరిగే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. దర్శి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా తనను, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డిని గెలిపించి వైఎస్ జగన్‌మోహనరెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కండె గంగయ్య, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మకాయల రాజయ్య, పార్టీ మండల కన్వీనర్ వైవీ సుబ్బయ్య, సర్పంచ్‌లు కేసనపల్లి కృష్ణయ్య, ఎం.నాగేశ్వరరావు, కాసు భాస్కరరెడ్డి, బొమ్మనబోయిన మహేష్, నక్కా రామకృష్ణ, ఎంపీటీసీలు బుల్లం వెంకటనర్సయ్య, కానాల శివారెడ్డి, ఆవుల లక్ష్మివెంకటరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ పోతిరెడ్డి నాగిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, వీరగంధం కోటయ్య, నుసుం ప్రతాపరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, నారు శ్రీనివాసరెడ్డి, బొరిగొర్ల గోవిందు, నుసుం సుబ్బారెడ్డి, వెంకట రమణ, రమణారెడ్డి, చిన సుబ్బయ్య పాల్గొన్నారు.